

# ప్రదీప నిర్ణయం

పి. పద్మావతి

"ఇలా అనకండి. ఏదో చెప్పండి. ఇంకా ఎన్నిసార్లు చెప్పను." అమర్ గొంతు ఠీవిగా ధ్వనించింది.

"అదికాదు బాబూ? మీ మాస్టారు సుందర్రామయ్యగారు చెప్పడం వల్ల ఇంత దూరం వచ్చాను. కాదనకు బాబూ! ఈ రెండు సంవత్సరాలలో వాడికి బి. ఏ. పూర్తయితే నాకు నిశ్చింత. ఏదో మీతో పాటు నీకు తోడుగా ఉండి రెండు మెతుకులు తిని కాలేజీకి పోతాడు. బాబు చచ్చి నీ కడుపున పుడతాను." అన్న దేవిడ్ కంఠం ప్రతిమాలుతూ విషాదాన్ని నింపుకొంది.

అయినా అమర్ మనస్సులో కదలిక లేదు. నిర్లక్ష్యముగా సిగరెట్ పొగని వలయాలుగా వ్యాపింపజేస్తూ "అయినా దేవిడ్‌కి ఆశ్రయం ఎలా యిస్తాననుకున్నారు? అతను నా యింట్లో ఉంటే నా స్టేటస్ ఏం కావాలి? అందరి ముందు. నా ఫ్రెండ్స్ ముందు నేను తల ఎత్తుకోగలనా?" అన్న అమర్ కనులలో అసహ్యం పొడ చూపింది.

దేవిడ్ ఆశ్చర్యచకితుడయ్యాడు. "అదేమిటి బాబూ? అలా అంటావు? నీలో యింత సనాతన భావాలు వున్నాయా? మాస్టారు "అమర్ చాలా మంచివాడు. అతనికి కులమతాల భేదాలు లేవు. చిన్నప్పుడు తనున్న పరిస్థితికి ఈ నాడు యింతటివాడైనందుకు, అమర్ మీలాంటి లేనివాళ్ళని ఆదరించి, మీ అబ్బాయిలాంటి వాళ్ళని వందమందిని సంవత్సరానికి బి. ఏ.లను చేయగలడు అన్నారు". అన్నాడు ఆశ్చర్యంగా అమర్ ముఖంలోనికి పరిశీలనగా చూస్తూ.

అమర్ కొద్దిసేపు తడబడి అంతలోనే తేరుకొని "అప్పటి తీరు వేరు. అప్పుడు నేను ఏదో అనుకున్నమాట నిజమే, ఇప్పుడిలా సాధ్యం అయినా నా యింట్లో మీ వాడిని ఉంచుకోవడం కుదరదు. అంతగా అయితే పదో పరకో యిస్తాను తీసుకోండి దేనికైనా పనికి వస్తాయి" అన్నాడు ఎంతో ఉదారంగా.

"వద్దులే బాబు నీ సహాయానికి కృతజ్ఞతలు. వస్తాను." బరువుగా నిష్క్రమించాడు దేవిడ్.

అసలు బుద్ధి లేకుండా పోతుంది మాస్టారికి. "ఇక్కడకు పంపడం చదువు నిమిత్తం డబ్బు నిమిత్తం. పైగా నువ్వు అప్పుడు వారాలు భోజనం చేస్తూ అందరు ఛీ కొడితే హైక్లాసు కాస్ట్ కావటం వల్ల స్కాలర్ షిప్‌లు లభించక పోవడం వల్ల అగచాట్లు పడుతున్న నిన్ను నేను బి. ఏ. పాస్ చేయించి మంచి ఆఫీసరుగా నిలబెట్టాను. అందువల్ల అల్లాంటి వాళ్ళకి సహాయం చేయమని ఒకటే నీతి సూత్రాలు! ఛీఛీ ఈ సారయినా ఈ విషయం మాస్టారితో గట్టిగా చెప్పాలి" అనుకున్నాడు అమర్.

అంతలో గాజుల సవ్వడితో పాటు రంగు రాని పైట చెరుగుల కదలికలు కిటికీ దగ్గరగా కన్పించింది మరి అంతలోనే వడివడిగా వెళ్ళిపోతున్న శబ్దం వినవచ్చింది. గబగబా బయటకు వచ్చిన అమర్‌కి అప్పుడే మేడ మెట్లు వేగంగా దిగి పోర్టికోలో వున్న కారు దగ్గరకు వెళ్తున్న ఆ మనిషిని చూడగానే నివ్వెర పడిన అతను మెల్లిగా తేరుకొని పెదవులు కదిల్చాడు "ప్రదీప" అనుకుంటూ.

అంతలోనే స్పృహ కలిగినట్లు అయిన అమర్ గబగబా తనూ మేడమెట్లు దిగాడు. అంతలోనే కారు దగ్గరకు చేరుకున్న ప్రదీప వెనకకు కాస్త తిరిగివచ్చి పనిచేసుకుంటున్న తోటమాలిని సమీపించి ఏదో చెప్పి హేండ్ బ్యాగ్ తెరచి అతని చేతిలో కాగితం పెట్టి వెళ్ళిపోయింది.

కారు స్టార్ట్ అవుతుంటే పెద్ద పెద్ద అంగలతో వెళుతున్న అమర్‌ని దాటుకుంటూ కారు దూసుకుపోయింది. అమర్ కనుబొమ్మలు సాలోచనంగా ముడిపడి అంతలోనే ఈర్ష్యాభిమానాలు కలబోసుకున్న అతని కళ్ళల్లో ఎర్ర జీరలు తారాడాయి.


తోటమాలి దగ్గరకొచ్చి "బాబుగారూ" అంటూ ఏదో చెప్పబోయాడు ఏడ్చినట్లే. "నోర్మాక్స్" అంటూ గద్దించాడు అమర్. "ఏం అమ్మాయిగారు వచ్చినప్పుడు నాతో చెప్పవద్దూరా, తిండికి టైనికొస్తే బయలుదేరతారు వెధవలు" "అది కాదు బాబుగారూ అమ్మాయిగారు రావడం తమకి తెలుసుననుకున్నాను. చివరితోనైనా మాటాడుతున్నప్పుడు వస్తే మీరు కోపగిస్తారని గాలేదు" అన్నాడు తోటమాలి భయపడిపోతూ వినయంగా.

సరే అంటూ ఆ కాగితాన్ని విసురుగా లాక్కున్నాడు.

తన గదిలోకివచ్చి కాగితాన్ని విప్పి చదవసాగాడు అమర్.

మిస్టర్ అమర్!

ఉత్తరాన్ని కాస్తయినా విడవకుండా చదవండి. ఒకరోజు మీరు, నేను విచిత్ర పరిస్థితిలో కలుసుకోవటం జరిగింది. పేరుకు తగినట్లు మీ రూపు నన్ను విచిత్ర అనుభూతికి లోను చేసింది. తరువాత మా నాన్నగారి ప్రాణస్నేహితుడు, ఎందరికో విజ్ఞానదీపిక మీ మాష్టారు సుందరరామయ్యగారు రావటంతో మనిద్దరి స్నేహం మరింత దృఢపడింది. మీమాటలు, చేష్టలు నన్నెంతో ఆనందపరిచాయి. మా నాన్నగారు నాకోసం వెతుకుతున్న వరుడు మీరేనని పించింది. సాధారణంగా నాకు స్నేహితులు గాని మరెవ్వరు లేరు. బి. ఏ. చదువుతున్న దానిక అంతా, నేను పెద్ద బిజినెస్ మాన్ కూతురు కావడంవల్ల; లక్షలకు అధికారి కావడంవల్ల కలిగిన గర్వం అనుకుంటారు. కొన్నిరోజులు నీతో దూరంగా కలిసి మెలిసి తిరగటంవల్ల చాలా విషయాలు ఈ మధ్యనే గ్రహించగలిగాను. మీ చరిత్ర ఏమిటో నాకు మొన్నటి వరకు మీరు చెప్పలేదు. మీరిప్పుడు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారు. దానికి కారకులు మీకు జ్ఞాపకమున్నా గుర్తుండరు. మీకు తెలిసినవారెవరైనా మీ చిన్నప్పటి విషయాలు గుర్తుచేస్తే, ఎదుటివాళని గాయపరిస్తే వాళ్ళని మాట్లాడనివ్వరు. ఇది ఎంతో సంకుచిత భావానికి నిదర్శనము. మీరు ఇప్పుడు ఈ స్థితిలో వున్నందుకు గర్విస్తూ, దానికి కారకులైన వాళ్ళని కృతజ్ఞత అందిస్తూ, మరికొంత మంది మీ లాంటి వాళ్ళని వెలుగులోకి తెస్తే మీ విజ్ఞాన వికాసాలకు పరిపూర్ణత. ఇంకొకటి ఏమీ కంటే తక్కువ కులం వాళ్ళంటే మీకు తగని చిన్నచూపని నేనూహించాను. క్రిష్టియన్స్ అంటే మీకు హీనత నేను క్రిష్టియన్ అని తెలుసుండి నాతో స్నేహానికి పెళ్ళివరకు రావాలని ఎందుకు ఆశపడ్డారో నాకు తెలుసు. స్వార్థపూరితమైన మీకు తెలుసు. నాకు మొదటినుంచి పెళ్ళంటే ఒక విధమైన భావాలు ఉన్నవి. జీవితానికి ఆపుకోలేని శృంగారం ఒకభాగం మాత్రమే. దానిని ఎంతో పవిత్రంగా కాపాడుకొంటూ వివాహానంతరము సాగించే సెక్సు దాంపత్యము అంటారు. నీలో పెరుగుతున్న శృంగారానికి వేదాంతమని ఆనకట్ట వేస్తే, అది సరియైన ఫలవంతాన్ని, ఆరోగ్య ఫలాన్ని ఇచ్చి నిన్ను పశ్య శ్యామలము చేస్తుంది. నాన్నగారు ఇప్పుడు పెళ్ళి చేసుకుంటావమ్మా అని అడిగితే నాకింతవరకు నచ్చిన వ్యక్తి తటస్థపడలేదు. ఏమన్నట్లు కూడటం జరిగిన తరువాత నేను మీ బాహ్యరూపాన్ని కావచ్చు మీరంటే యిష్టపడింది నా మనస్సు. ఒకసారి మీరేమన్నారో తెలుసా, హోటల్లో రూమ్‌బుక్ చేసుకుందామని దానికి నేను భయపడితే రెప రెప లాడుతున్న నన్ను చూచి "మరేం పరవాలేదు. పెళ్ళి కాకుండానే అన్నీ తెలుసుకోవడం మంచిది" అన్నారు. నాకు అసహ్యంతో ఒళ్ళు జలదరించింది. నాచెయ్యి పట్టుకుంటూ మీరు తరవాత రకరకాల వేడిగా ఉద్రేకంగా సెక్స్ గురించి వాళ్ళు విస్తుంటే నాకు చెప్పలేని జుగుప్స కలిగింది. నాకు స్వతాగా ఇప్పుడు అదంటే అసహ్యం. కాని మితిగా దాన్ని వాడుకుంటే భరించవచ్చు అనిపించేది. మీ చేష్టలతో అదినాలో పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది. పైగా క్రిష్టియన్స్ గురించి తేలిగ్గా వారి బుద్ధి గురించి ఎంతో హీనంగా మాట్లాడారు. మీకు తెలిసిన వాళ్ళలో, మీ ఊళ్ళలో అటువంటి వాళ్ళు ఎక్కువగా మీకు తారసపడి వుండవచ్చును. అందుచేత అందరినీ ఆక్షేపించడం కోరని పని మీరు మీ స్నేహితులతో నేను చూడకుండా నా గురించి వారు "బలేఅమ్మాయిని కొట్టావురా అమర్, బలే బావుంది" అంటుంటే, మీరు అమ్మాయి బాగుకంటే వాళ్ళ నాన్న ఆస్తి పరపతిరా. కోట్లకు అధికారి, మన స్టేట్ ఛీఫ్ మినిస్టర్ ప్రాణ స్నేహితుడు. ఇంక ఎందరికో పార్లమెంటు మెంబర్లకు ఫ్రెండ్. నాకు అయ్యేయస్ సీటు రావాలనుకుంటున్నాను. తరువాత మన లైఫ్ టూడు దని గురించే ఈ ప్రేమలు గట్రా అంటూ. అప్పుడు మీ నిజస్వరూపం పూర్తిగా అర్థమయింది నాకు. నాన్నగారు అమర్ ఎటువంటి వాడమ్మా అని సుందరరామయ్యగారి మాటలవల్ల నన్ను ప్రశ్నిం



# సామెతల కథలు

## జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం

సాధారణంగా ఆయుర్వేదవైద్యుడు మందు యిచ్చే ముందు "వైద్యం నారాయణో హరి" అంటాడు. అంటే వైద్యం దేవునితో సమానమని అర్థం. మందు ఇచ్చిన వెంటనే "జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం" అంటాడు. అంటే అతడి ఉద్దేశ్యం యిచ్చిన మందు జీర్ణించి, వ్యాధి నిర్మూలనం కావాలని, అది అతడి కోరిక. ఈ పలుకుబడి వెనుక నున్న కథ వాతాపి గాథ. అంతేగాని వాత వ్యాధిని గురించి మాత్రం మట్టుకు గాదు.

వాతాపి ఒక రాక్షసుడు. అతడి సోదరుడు ఇల్వల్వుడు. వారి నగరం మణిమతి పురం. సింహికా విప్రచిత్తుల కుమారులు. ఇల్వల్వుడు ఒకసారి, సకల కామసిద్ధకరమైన ఒక మంత్రము నుపదేశింపమని ఒక బ్రాహ్మణుని అడిగాడు. ఆ బ్రాహ్మణుడు, మంత్రము రాక్షసునకు ఉపదేశించటానికి నిరాకరించాడు. అప్పటి నుండి ఇల్వల్వునకు బ్రాహ్మణులంటే పట్టరాని కోపం. వారి నాశనం చేయాలని పట్టుపట్టాడు. వాతాపి సహాయంతో వాళ్లను నాశనం చేయటానికి పూనుకున్నాడు.

వాతాపి కామరూపుడు. ఏ ఆకారమునైనను పొందగలడు. ఇల్వల్వుడు, బ్రాహ్మణులను భోజనమునకుపిలిచి వాతాపిని మేకగా చేసి. దాన్ని కోసి వండి, బ్రాహ్మణులకు వడ్డించును. వాళ్లు భోంచేయగానే, వాతాపిని పేరు పెట్టి రమ్మని పిల్వగా, అతడు, ఆ బ్రాహ్మణుని పొట్టను చీల్చుకుని బయటకు వచ్చును. అలావారు ప్రతి దినమూ బ్రాహ్మణులను చంపుచుండెడువారు. ఈ రహస్యము బ్రాహ్మణులకు తెల్సింది. వారందరూ కల్సి ఆలోచించుకుని వెళ్లి, ఈ విషయాన్ని అగస్త్యునకు చెప్పి బ్రాహ్మణులను ఏలాగైనా కాపాడమని మొరెట్టుకున్నారు. అగస్త్యుడు వారికి ధైర్యంచెప్పి పంపాడు.

ఒకనాడు అగస్త్యుడు ఇల్వల్వుని యింటికి భోజనానికెళ్లాడు. ఇల్వల్వుడు మామూలుగానే, వాతాపిని వండి, అగస్త్యునకు వడ్డించాడు. అగస్త్యుడు ఏమీ ఎరుగనట్టుగా మామూలుగానే భోజనం చేసాడు. ఇల్వల్వుని కుత్రమును తెల్సిన అగస్త్యుడు, భోజనం పూర్తయిన వెంటనే ఇల్వల్వుని కన్నా ముందుగా "జీర్ణం-జీర్ణం-వాతాపి జీర్ణం" అన్నాడు. వాతాపి జీర్ణమయ్యాడు. ఇది తెలియని ఇల్వల్వుడు, అగస్త్యుని అంత మొందిస్తున్నానన్న సంతోషంతో వాతాపిని పిల్చాడు. వాతాపి రాలేదు. ఇల్వల్వుడు జరిగినది అంతా గ్రహించాడు. ఏమీ ఎరగనట్టుగా నటించి, అగస్త్యునకు సకల మర్యాదలూ చేసి పంపాడు.

*పద్మావతీ గంగాధర్.*

## ప్రదీప నిర్ణయం

చాడు నాన్నగారి మాటలలోని భావం నాకు అర్థమయింది. కొన్నాళ్లు ఆగాలి నాన్నా అని నేను నాన్నగారికి కొన్ని సంగతులు రహస్యంగా చెప్పాను. ఆయన సరేనన్నారు. ఇంతకు నా చరిత్ర మీకు మొదట నుంచి తెలియదు. నాన్నగారు హిందూ మతస్థులు సనాతన వేదనాదాలు వర్ధిల్లిన శీలమే సంపదగా భావిస్తూ నిష్ఠను కడిగే అతి సనాతుని యింట పుట్టారు. ఉన్నత వంశ సంజాతములు తెలుగుతల్లి ముద్దులకొడుకు నాన్నగారు. ఉద్యోగాల రీత్యా భరతఖండమంతా తిరుగుతూ భారత రాజధాని ఢిల్లీ చేరుకున్నారు అక్కడ కొంతమంది ఫ్రెండ్స్ బలవంతం వల్ల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మిషనరీ మొత్తం తీసుకున్నారు. అప్పుడే ఆంగ్లో యిండియన్ మిస్ మేరీ పాల్‌ను ఆవిడ దీక్ష ఆశయాలకై సంస్కారం గల ఆవిడ వ్యక్తిత్వానికి పరవశించి ఆవిడను పెళ్లి చేసుకున్నారు. అలా రెండు ఉత్తమ విజ్ఞానాల సంస్కారాల ఉన్నత కలయికే ప్రదీప జన్మరహస్యం. నాకు జన్మనిచ్చిన తల్లి కొద్దిరోజులకే అసువులు బాసింది అప్పటికే నాన్నగారు ఉద్యోగము వదలి బిజినెస్ చేస్తూ స్థిరపడ్డారు. కాని నాన్నగారికి తన తెలుగు రాజధాని హైదరాబాదులో ఉండాలనే ప్రబల కాంక్షవల్ల, ఇక్కడ భవనాన్ని నిర్మించి ఇక్కడ వున్న మా పిన్నికి నా సంరక్షణ బాధ్యత ఒప్పగించి, ఆయన ఢిల్లీ వెళ్లి వస్తుంటారు. మీకు యింతవరకు మన స్నేహం కలిశాక నాన్నగారిని చూడలేదు. మరి ఆయన యిక్కడ లేకపోవటం వల్ల. సుందర్రామయ్యగారి అనుమతిపొంది ఆయన చేతి లెటరు తెప్పించుకుని మీచేత కాళ్ళు చేతులు పట్టుకొని తన పాద రక్షణకి తన బిడ్డకి ఒక మార్గం చూపమని అడిగిన ఆ డేవిడ్ ఎవరో తెలుసా? ఆయనకి పేదతనం లేదు. ఆర్థిక బాధ లేదు. మనస్సు ఎప్పుడూ నిర్మల చిత్తంతో ప్రవహించే గంగానది లాంటిది ఆయన హృదయం. ఆయనకి ఉన్నది తన ప్రాణ సమానమైన కూతురు ప్రదీప. ఇప్పటికైనా అర్థమైందనుకుంటాను. ఆయన ఎవరు? నా తండ్రి డేవిడ్ నా నిర్ణయం మీకు అర్థమైందనుకుంటాను. నా పెళ్లి అంటేనే నాకు రోత పుట్టింది. ఈ విశాల విశ్వంలో నేను ఒంటరిగానే జీవించగలనన్న ధైర్యం నాకు ఉన్నది. సర్వ మానవకోటిని నా పాపలుగా చూసుకొని, నా ఆస్తిని దీనజనులకై వెచ్చిస్తాను. నాతల్లిదండ్రులు నాకు పెట్టిన నామాన్ని సార్థకం చేసుకుంటాను. అంతగా నా ఆడజీవితానికి నాకు తోడుగా నిలవాలంటే, ప్రపంచ ప్రసిద్ధి పొందిన మా మిషనరీ సంఘాలు ఉండనే ఉన్నాయి – వుంటాను. మిస్టర్ ఆనంద్ మీకు బాధ కలిగించినితే క్షమించమని ప్రార్థిస్తున్నాను.

సెలవు

గుడ్ బై

ప్రదీప.